www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 2 అక్టోబర్ 2023
5
వైఎస్ఆర్



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ప్రజాశక్తి - పోరుమామిళ్ల టౌన్

గ్రంథాలయాలు విజ్ఞాన గనులని విద్యార్థులు పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విశ్రాంత డిప్యూటీ డిఇఓహెచ్ఓ డాక్టర్ మార్కాపురెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్య వర్గ సభ్యులు ఖాసీమ్ వల్లి, గ్రంథాలయాధికారి అఫ్రిది ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయంలో ప్రతి ఆదివారము విద్యార్థుల కోసం కథలు, మహానుభావుల జీవిత చరిత్రలు చదవడం, పాటలు, దేశ భక్తి గేయాలు పాడటం వంటి కార్యక్రమాలను జెవివి సహకారంతో నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన కథలు, దేశభక్తి గేయాలు పాడటంలో విజేతలైన వారితో పాటు, పాల్గొన్న ప్రతి విద్యార్థికి జెవివి కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దాదాపీర్, పాఠకులు రంగనాయకులు, ఖదీర్‌బాషా, ఖాజావలి పాల్గొన్నారు.

'ఉక్కు'ను సాధించే వరకు పోరాటం : డివైఎఫ్ఐ


గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

స్వాతంత్ర్య పోరాటంలో జాతిని ఏకం చేసి పోరాడిన మహాత్మా గాంధీ స్ఫూర్తితో కడప ఉక్కును సాధించుకుందాం, మత సామరస్యాన్ని కాపాడుకుందాం, విభజన హామీల అమలుకై పోరు సాగిద్దాం అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీల రాష్ట్ర కో - కన్వీనర్ ఎం. ఆర్.నాయక్ తెలిపారు. అక్టోబర్ 2 గాంధీజీ జయంతి పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థి, యువజన సంఘాల అధ్వర్యంలో కడపలో స్థానిక వెంకట సాయి కొచింగ్ సెంటర్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. గాంధీజీ మత సామరస్యాన్ని పాటిస్తూ వచ్చాడు అన్నారు. బిజెపి దానిని పూర్తిగా విస్మరించిందన్నారు. దేశాన్ని అంబానీ, ఆదానిలకు తాకట్టు పెట్టిందని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతున్నదన్నారు. ప్రధానంగా విభజన హామీలలో కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడంలో కేంద్రం ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ప్రత్యేక హోదా ,రాయలసీమకు ప్యాకేజీ వంటివి ఇవ్వలేదన్నారు. లక్షల మంది యువకుల కల కడప ఉక్కు పరిశ్రమ అన్నారు. రాష్ట్రంలో ముగ్గురు ముఖ్యమంత్రులు కడప ఉక్కుకు మూడు విలాఫలకాలు వేశారని చెప్పారు. .రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్ష పార్టీలు కేంద్రం పై ఒత్తిడి తీసుకురావడం లేదని చెప్పారు. గాంధీజీ కన్న కలలకు బిజెపి పాలనకు పూర్తి విరుద్ధమన్నారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు ఉదాహరణ మధ్యప్రదేశ్ ,ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలలో మహిళల పై జరిగిన అత్యాచారాలే అన్నారు. కడప ఉక్కు కోసం, విభజన హామీల అమలు కోసం, జాతి సమైక్యత కోసం, మత సామరస్యము కోసం ప్రతి ఒక్కరం పాటు పడదాం అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి

- కాంతార తరహా నృత్యంలో చెలరేగిన మంటలు
- నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని నడివూరు వినాయక నిమజ్జనంలో అపశృతి చోటు చేస్తుంది. వివరాలు.. శనివారం రాత్రి నగర పంచాయతీ పరిధిలోని నడివూరు వినాయక నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా కాంతారా సినిమా వేషధారణ నృత్యాన్ని వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. నృత్యాన్ని వీక్షించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. నృత్యం వ్యక్తి చుట్టూ పెట్రోల్ పోసి నిప్పు పెట్టి మధ్యలో నృత్యం చేసేలా ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో పెట్రోల్ పోసి నిప్పు పెట్టే సమయంలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడడంతో చుట్టూ ఉన్న ప్రజలు పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడున్న ఆరుగురికి మంటలు వ్యాపించాయి. అందులో నలుగురి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తీవ్రంగా గాయపడిన చందు , హేమ శ్రీ , చైతన్య , సూరిని వెంటనే ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. వీరిలో చందు, హేమశ్రీ, చైతన్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వీరిలో ముగ్గురు చిన్నారులున్నాయి. వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పోలీసుల భద్రత వైఫల్యంతోనే ఘటన జరిగిందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అనుమతులు లేకున్నా డిజెలతో శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్నా పోలీసులు ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలు ఉల్లంఘించిన కమిటీ సభ్యులపై కఠిన చర్యలు తీసుకొని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పలువురు కోరుతున్నారు.


కాంతార వేషధారణ చుట్టూ చెలరేగిన మంటలు, గాయపడిన బాలుడు

వృద్ధులను బాగా చూసుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి - కడప

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పిల్లలు బాగా చూసుకోవాలని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన కడప నగరంలోని ఆజాద్ నగర్ లో గల బృంద వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అక్కడ ఉన్న వృద్ధులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. తరువాత రిమ్స్ ఆవరణలోని వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. మహిళలకు ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవ అధికార సంస్థను సంప్రదించాలన్నారు. మరియాపురంలోని సాంఘీక సంక్షేమశాఖ బాలికల వసతి గృహాన్ని సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. వంటశాలను, వసతి గదులను పరిశీలించారు. విద్యార్థినులు సత్ప్రవర్తనతో విద్యనభ్యసించాలని సూచించారు. రిజిస్టర్లను పరిశీలించారు. విద్యా, ఆరోగ్య విషయాలపై జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బాపూజీకి అక్షర చిత్ర నివాళి

ప్రజాశక్తి - కడప

మహాత్మా గాంధీ అంటే ప్రతి భారతీయుడికి ఎంతో గౌరవం. ఆ గౌరవాన్ని పలువురు పలు విధాలుగా వ్యక్తం చేస్తుంటారు. జిల్లాలోని సిద్ధవటం మండలం, భాకరాపేట, 11వ పటాలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నటువంటి సమీర్ బాష కూడా అలాంటి వ్యక్తుల్లో ఒకరు. ఆయనకు బాపూజీ అంటే ఎంతో ఇష్టం. గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా దాదాపు నాలుగున్నర గంటల పాటు శ్రమించి మహాత్మా గాంధీ అనే నామాక్షరాలతో బాపూజీ రూపాన్ని చిత్రించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయనను ప్రశంసించారు. జాతి యావత్తును ఒక్కతాటిపై నడిపిన ఆ మహా నాయకుడు ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత అనీ, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన గొప్ప మహనీయుడని అందుకే ఈ విధంగా ఆయనకు అంజలి ఘటిస్తున్నానని సమీర్ బాష తెలిపారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

ఆదర్శ ఉపాధ్యాయులకు అవార్డులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసో సియేషన్ (ఐటా) జిల్లా శాఖ తరపున జిల్లాలో ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెస్తూ అంకితభావంతో పనిచేస్తూ ఆదర్శవంతంగా ఉంటున్న 13 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఆదివారం వారిని మదరస జెహరా లోని కాన్ఫరెన్స్ హాలులో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి యస్.బి. అంజాద్ బాషా, ఐటాలి జాతీయ ప్రధానకార్యదర్శి మీర్ ముంతాజ్ అలీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ఐడియల్ టీచర్ అవార్డు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఐటా జాతీయ కార్యదర్శి షాకీర్ హుస్సేన్, ఐటా జిల్లా అధ్యక్షులు నజీర్ బాష, జిల్లా గౌరవ అధ్యక్షులు మౌలానా గౌస్ మొహిద్దీన్ నిజామీ, జిల్లా కార్యదర్శి అబ్బాస్ అలీ, రాష్ట్ర ట్రెజరర్ ఫయాజుర్ రెహమాన్, జె.ఐ.హెచ్. అధ్యక్షులు ఖాదర్ వలీ, జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సలావుద్దీన్ కుమార్తె వివాహ వేడుకల్లో ప్రముఖులు

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరంలోని మేడా కల్యాణ మండపంలో ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కుమార్తె వివాహ వేడుకల్లో ప్రముఖులు పాల్గొన్నారు. వధూవరులకు వివాహ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి, టిడిపి, కాంగ్రెస్, జనసేన పార్టీ నాయకులు, పలువురు ప్రముఖులు, మత గురువులు, బంగారం వ్యాపారస్తులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


సలావుద్దీన్ కుమార్తె వివాహ వేడుకల్లో ప్రముఖులు


సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా

ప్రాథమిక విద్యకు పాతరేస్తే ఉద్యమిస్తాం

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రాథమిక విద్యకు పాతరేస్తే ఉద్యమిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా హెచ్చరించారు. ఆదివారం యుటిఎఫ్ స్వర్ణోత్సవాల ప్రారంభ వేడుకలలో భాగంగా విజయవాడలోని ఆయానా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశం అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 49 వసంతాలు పూర్తయిందని 50వ సంవత్సరంలోకి అడుగుడిన సందర్భంగా గతంలో పనిచేసిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుల పోరాట ఫలితాలను, త్యాగాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తులో 50 సంవత్సరాలకు సరిపడా ఉద్యమ స్ఫూర్తిని అందరిలో రగిలించడానికి ఈ సమావేశాలు తోడ్పడాయని తెలిపారు. విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యల పోరాటంలో అలుపెరుగని రాజీలేని పోరాటాల ద్వారా ఎన్నో విజయాలు యుటిఎఫ్ సాధించిందని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల తీసుకుబోయే వ్యతిరేక విధానాలను ఎదుర్కోవడంలో ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రాథమిక పాఠశాలల విలీనం వల్ల ప్రభుత్వ ప్రాథమిక విద్య పూర్తిగా దెబ్బతిని పాఠశాలలు మూతపడే స్థితికి వస్తున్నాయని తెలిపారు. దీనిని ఎదుర్కోవడానికి భవిష్యత్తులో ఒక ప్రణాళిక బద్ధమైన ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తానని పాదయాత్రలో అనేకమార్లు తెలిపి ఇప్పుడు మాట తప్పి మరొక కొత్త దుర్మార్గపూరితమైన జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టడం ఉద్యోగ ఉపాధ్యాయులను మోసగించడమేనని పేర్కొన్నారు. సిపిఎస్, జిపిఎస్ పెన్షన్ విధానం కాకుండా పాత పెన్షన్ విధానం అమలు పరిచేంతవరకు పోరాడుతూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాధన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఏజాస్ అహ్మద్, చంద్ర ఓబుల్ రెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సుదర్శన్, నాయకులు దేవదత్తం, బాబు పాల్గొన్నారు.

స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దుతాం

- డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరాన్ని రాష్ట్రంలోనే ఆరోగ్యకరమైన స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతున్నామని ఉపముఖ్యమంత్రి ఎస్. బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ 'స్వచ్ఛతాహి సేవా' పిలుపు మేరకు ఆదివారం పాతబస్టాండు ఆవరణలో నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ ఆధ్వర్యంలో చేపట్టిన గంట సేపు శ్రమదానం కార్యక్రమంలో నగర మేయర్ కె.సురేష్ బాబు, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ శ్రమదానం చేసి చెత్త చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశ ప్రధాని పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ఈ 'స్వచ్ఛతాహి సేవా' కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు సంస్థాగత రంగాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఒక్క గంట సేపు స్వచ్ఛందంగా వారి పరిసరాలను శుభ్రం చేసినట్టు తెలిపారు. ఇదే స్ఫూర్తితో నగర ప్రజలు స్వచ్ఛందంగా ఎవరి పరిసరాలు వారు శుభ్ర పరుచుకుంటే నగరం ఆరోగ్యకరంగా, ఆహ్లాదకరంగా, స్వచ్ఛంగా మారుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నగరాన్ని మరింత స్వచ్ఛంగా తీర్చి దిద్ది రాష్ట్రం లోనే ఆదర్శవంతంగా నిలుపుతామన్నారు. మేయర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరపాలక సంస్థ చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ చర్యలను ప్రతిఒక్కరు తప్పక పాటించాలని కోరారు. నగర ప్రజలు ప్రతి ఒక్కరూ పరిశుధ్యంపై అవగాహన పెంచుకుని మన ఇంటి లాగే మన పరిసరాలు, మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర కార్పొరేటర్లు, నగర పాలక అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలకు పెద్దపీట

4న తేనె శుద్ధి పరిశ్రమకు శంకుస్థాపన
ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లకు గ్రీన్‌సిగ్నల్
హార్టీకల్చర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఐజె మైఖేల్‌రాజీవ్

ప్రజాశక్తి - కడపప్రతినిధి

జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు ఆదరణ పెరుగుతోంది. ఈమేరకు రాష్ట్రప్రభుత్వం వాణిజ్య పంటల సాగును ప్రోత్సహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 17 రకాల పండ్లతోటలు సహా కూరగాయలు, పువ్వుల సాగును కలిపితే 25 రకాల వాణిజ్య పంటలు సాగులో ఉన్నాయి. ఉద్యాన పంటల సాగుకు మెరుగైన ప్రోత్సాహకాలతో ముందుకు సాగుతున్నాం. జిల్లాను హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామనే సాగుతున్న ప్రచారాన్ని సాకారం చేసుకునే దిశగా కదులుతున్నాం. అరటి, మామిడి, చీనీ దిగుబడుల్లో రాష్ట్రంలోనే ముందంజలో ఉన్నాం. వీటికి అదనంగా ఆయిల్‌ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాం. ఉద్యాన, వాణిజ్య పంటల దిగుబడులకు మంచి ధరలు లభించడం, వాటిని విదేశాలకు ఎగుమతులు చేయడం ద్వారా విదేశీమా రకద్రవ్యాన్ని సమకూర్చడంపై దృష్టి సారించామని పేర్కొంటున్న హార్టీకల్చర్ డిప్యూటీ డైరెక్టర్ ఐజె మైఖేల్‌రాజీవ్‌తో ముఖాముఖి...



ముఖా ముఖి..

ఉద్యాన సాగు వివరాలు తెలపండి?

జిల్లాలో 1.60.733 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. దేశీయంగా ఉద్యాన పంటలకు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో ఉద్యాన, వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాం. ఇందులో భాగంగా ఏటా ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరుగుతూ వస్తోంది. ఇందులో ప్రధానంగా అరటి, మామిడి, చీనీతోటలు, కూరగాయల తో టలు పెద్దఎత్తున సాగులో ఉన్నాయి.

ఉద్యాన స్కీమ్‌ల వివరాలు చెప్పండి?

ఎంఐడిహెచ్, ఆర్‌కెవివై స్కీములు అమల్లో ఉన్నాయి. మిషన్ ఇంటెగ్రేటెడ్ డెవలప్‌మెంట్ పథకం కింద 40 నుంచి 50 శాతం సబ్సిడీ అందజేస్తున్నాం. ఆర్‌కెవివై స్కీమ్ కింద పత్తి సెంటర్లలో 35 శాతం సబ్సిడీ, ఆరెంజ్, కూరగాయల సాగుకు 50 శాతం సబ్సిడీ అందజేస్తు న్నాం.

పండ్లతోటల వివరాలు తెలపండి?

జిల్లాలో 17 రకాల పండ్లతోటలు సాగవుతున్నాయి. పండ్ల తోటలతోపాటు ఎనిమిది రకాల కూరగాయలు, పువ్వుల తోటలు సాగవుతున్నాయి. ఇందులో 10,112 ఎకరాల్లో మామిడి, 20, 431 ఎకరాల్లో అరటి, 65,379 ఎకరాల్లో చీనీ, 2011 ఎకరాల్లో సపోటా, 835 ఎక రాల్లో బొప్పాయి సాగవుతోంది. వీటితోపాటు జామ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, ఉల్లి, టమోటా, చామంతి తదితర పూలతోటలు సాగులో ఉన్నా యి.

హార్టీహబ్ ప్రచారంలో వాస్తవికత ఎంత?

హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తామనే ప్రచారంలో వాస్తవికత ఉంది. రాష్ట్రంలోనే జిల్లాలో పండ్లతోటలు పెద్దఎత్తున సాగులో ఉన్నాయి. జిల్లా లోని పులివెందుల ప్రాంతం నుంచి అరటి ఉత్పత్తులు మధ్యాసియా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇప్పటి వరకు దేశాయ్ కంపెనీ, ఐఎన్ఐ, మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీల ఆధ్వర్యంలో ఎగుమతులు జరుగు తున్నాయి. ఇదేతరహాలో వీరబల్లి బేనీషా రకం మామిడి దేశ, విదేశీ మార్కెట్లకు తరలిపోయే అవకాశాలు ఉన్నాయి. దీంతో పాటు దోస, బొప్పాయి ఉత్పత్తులు అదేదారిలో ఉన్నాయి. వీటి సంరక్షణకు ఇప్పటికే రైపనింగ్‌ఛాంబర్స్, ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు, పండ్ల రసాల కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకుంటోంది.

ప్రోత్సాహకాల గురించి తెలపండి?

కొత్త ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. సాగు దగ్గర నుంచి మార్కెటింగ్ వరకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నాం. ఉదా: డ్రాగన్‌ఫ్రూట్స్, దానిమ్మ తదితర ఇతర కొత్త రక పు పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాం.

సబ్సిడీల వివరాలు తెలపండి?

రైపనింగ్‌ఛాంబర్స్, శీతలీకరణ కేంద్రాల ఏర్పాటుకు సబ్సిడీలు ఇస్తున్నాం. ఎఫ్‌పిఓలకు 75 శాతం కలెక్షన్ సెంటర్లుకు, వ్యక్తిగత కోటా కింద రైతులకు 35 శాతం చొప్పున సబ్సిడీలు అందిస్తున్నాం. ఇప్పటికే జిల్లాలో ఐదు ప్రాంతాల్లో రైపనింగ్ ఛాంబర్స్ ఏర్పాటు చేశాం. రైతులు దరఖాస్తు చేసిన వెంటనే స్పందిస్తున్నాం. దీంతోపాటు ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు, పండ్ల రసాల పరిశ్రమల స్థాపనలను ప్రోత్సహిస్తున్నాం. ఫలి తంగా రైతుల దిగుబడులకు మెరుగైన ధర లభించడంతోపాటు ఆర్థిక జవ సత్వాలు ఒనగూరే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని అను కుంటు న్నాం.

ఫుడ్‌ప్రాసెసింగ్ ఏర్పాటుపై స్పందించండి?

ప్రధానమంత్రి సూక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం అమల్లో భాగంగా ప్రతి పార్లమెంట్ పరిధిలో ఫుడ్‌ప్రాసెసింగ్ పరి శ్రమలను ఏర్పాటు చేస్తున్నాం. 35 శాతం సబ్సిడీతో యువతను ప్రోత్సహిస్తోంది. ఇందులోభాగంగా ఈనెల 4న కడప పార్లమెంట్ పరిధిలోని పులి వెందుల్లో అరటి ఆహార శుద్ధి పరిశ్రమ యూనిట్ ఏర్పాటు చేయను న్నాం.

వాణిజ్య సాగును వివరించండి?


జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగుపై దృష్టి సారించాం. ఆరు మండలాల్లో 200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు కసరత్తు చేశాం. ఈమేరకు సువెన్ ఆర్గో కంపెనీ సైతం సుముఖత వ్యక్తం చేసింది. ఈనేపథ్యంలో జిల్లాలోని బి.మఠం, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, పోరుమా మిళ్ల, కాశినాయన మండలాలను ఎంపిక చేశాం. రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

ఇ-క్రాప్ బుకింగ్ పరిస్థితి ఎలా ఉంది?

ఈనెల 23 నాటికి 95 శాతంపైగా ఇ-క్రాప్ బుకింగ్ చేశాం. సెప్టెంబర్ 30 నాటికి 100 శాతం లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకుంటాం.

సాహితీ మూర్తిత్వాన్ని ప్రతిబింబించే పరిశోధన

ప్రజాశక్తి- కడప అర్బన్


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మూల మల్లికార్జునరెడ్డి

డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి పరిశోధించి పుస్తకంగా వెలువరించిన 'స.వెం.రమేశ్ రచనలు-పరిశీలన' ఆయన సాహితీమూర్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉందని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. జిల్లా రచయితల సంఘం, సూర్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ .పెద్దిరెడ్డి నీలవేణి రచించిన పుస్తకావిష్కరణ సభ సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నీలవేణి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆచార్య పేట శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో 'స.వెం.రమేశ్ రచనలు - పరిశీలన' అనే అంశంపై పరిశోధన చేసి సమ ర్పించిన సిద్ధాంత గ్రంథానికి ప్రతిరూపమే నేటి ఆవిష్కరణ పుస్తకమన్నారు. రమేశ్ తెలుగు భాషా సాహిత్యాలకు చేసిన ఉద్యమాలను, వేమనపై చేసిన పరిశోధనల సమాహారాన్ని నీలవేణి చక్కగా విశ్లేషిం చారన్నారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డి, ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి, చింతకుంట శివారెడ్డి , సూర్య ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి.సూర్యారావు, నందలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రన్సిపాల్ కె.శ్రీదేవి, ఆచార్య జి.సాంబశివారెడ్డి, ఆచార్య గులాం తారిఖ్, డా. రామాంజులరెడ్డి, అనుపాటి సుబ్బరాయుడు, గానుగపెంట హనుమంతరావు, పోచెంరెడ్డి సుబ్బారెడ్డి, నాగ మహేశ్వరరెడ్డి, బాల యల్లారెడ్డి, జయరామిరెడ్డి, లెక్కల గోవిందరెడ్డి, శ్రీని వాసులరెడ్డి, మధుబాబు, డా.వెల్లాల వెంకటేశ్వరాచారి, డా.పాలెం వేణుగోపాల్, డా.జి.వి.సాయిప్రసాద్, డా.అనుగూరు చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.


ఆస్పత్రిలోని పరికరాలు పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

భారతి ఐ హాస్పిటల్ ఇన్నైట్ రిఫ్రాక్టివ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

కడప నగరం ఎర్రముక్కపల్లి సర్కిల్ ద్వారక నగర్‌లో డాక్టర్ ఎన్. స్వరూపారాణి, డాక్టర్ ఆర్. జి.వి. రెడ్డి కుమార్తె డాక్టర్ హారిక రెడ్డి, అల్లుడు డాక్టర్ శివతేజ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన 'భారతి ఐ హాస్పిటల్ ఇన్నైట్ రిఫ్రాక్టివ్ సెంటర్' ను ఆదివారం ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, వైసిపి జిల్లా అధ్యక్షులు, మేయర్ సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జున రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి కంటి వైద్య సేవలు అందించి రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. డాక్టర్ ఎన్. స్వరూపారాణి, డాక్టర్ ఆర్. జి. వి. రెడ్డి, డాక్టర్ హారికా రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా వాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని మెరుగైన వైద్య సదుపాయాలు తమ ఆస్పత్రిలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాయలసీమలోనే అత్యాధునిక వైద్య పరికరాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. అన్ని రకాల కంటి వైద్య చికిత్సలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు నాగేందర్ రెడ్డి, డాక్టర్లు ఏ. సురేఖ, డాక్టర్ రాజా వెంగల్ రెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు, భారతి హాస్పిటల్ సిబ్బంది, ఆప్టికల్ షాప్ యజమాని గోవిందు ఎద్దుల కొండ్రాయుడు, వైసిపి నాయకులు, డాక్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్రానికి బిజెపి శనిగ్రహం : పిసిసి


ప్రజాశక్తి - కడప

రాష్ట్రానికి బిజెపి ఒక శనిగ్రహం, వైసిపి, టిడిపి రాహుకేతువులుగా దాపరించాయని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇంద్రభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు కావాల్సిన అన్ని వనరులు ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, చిన్న చూపు వల్ల నిర్మాణానికి నోచుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే కడప ఉక్కు ఫ్యాక్టరీ వస్తుం దన్నారు. చింతకొమ్మదిన్నె మండలం కొప్పర్తి గ్రామ పరిధిలో, జమ్మలమడుగు మండలం పి బొమ్మపల్లి, సున్నపురాళ్లపల్లి వద్ద, మైలవరం మండలం ఎం. కంబాలదిన్నె వద్ద స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కావలసినంత భూమి ఉందన్నారు. రాయలసీమలో ప్రత్యేకించి కడప జిల్లాలో నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం 2014లో రాష్ట్ర విభజన సమయంలో కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(సెయిల్) ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారం నిర్మించాలని యువజన చట్టంలో 13వ షెడ్యూల్లో పేర్కొందన్నారు. ఈనెల 6న కడప నగరంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, సభ ఉంటాయని చెప్పారు. అందరూ పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతం రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పాల గిరి శివ, మహిళా అధ్యక్షులు శ్యామల, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీఖాన్, జిల్లాలోని అసెంబ్లీల సమన్వయ కమిటీ కన్వీనర్లు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీలో చేరికలు** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అందరికీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో ఎన్. తాజ్ అహ్మద్, చెంద్రరాయుడు, జమాలయ, చిన్న చంద్ర, మౌర్య, సుశీల, ఇలియాస్, భాను, చాందు, దర్బారు, అహమ్మద్, కార్తికేయ, పెద్ద చంద్ర ఉన్నారు.

వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్న పిఎం, సిఎం : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్ర, రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సిబిఐ, సిఐడి పోలీస్ శాఖను భ్రష్టు పట్టించి వాటిపై ప్రజల్లో విశ్వాసం లేకుండా చేశారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయాల్సిన ఐఎఎస్, ఐపిఎస్‌లు రాజకీయ హోదాలకు, డబ్బులకు బానిసలై తను కష్టపడి చదువుకుని వచ్చిన స్థితిని మరించి వ్యక్తి గత ప్రయోజనాలకు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో దేశంలో వ్యవస్థలు పైన నమ్మకం లేకుండా చేశారన్నారు. ప్రాంతీయ పార్టీల, ప్రతిపక్ష నాయకులను భయపెట్టి లొంగదీసుకోవాలనే ఉద్దేశంతో దర్యాప్తు సంస్థలపైన ఒత్తిడి తెచ్చి లోకల్ ముఖ్యమంత్రితో జతకలుపుకొని వేధిస్తున్నారని వారోపాయరు. నీతి లేని రాజకీయాలకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి జగన్ ఇలాగే పరిపాలిస్తే భవిష్యత్తులో మీరు కూడా ఇదే అనుభవాన్ని అనుభవించాల్సింది వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో మైనారిటీ నాయకులు రూపనగుడి హుస్సేన్, రాజంపేట అబ్దుల్ సలాం, నాదిండ్ల దస్తగిరి పాల్గొన్నారు.



ఫాతిమా మెడికల్ కళాశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కు హాజరైన డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో జ్వరాలు అధికంగా వస్తున్న గ్రామాల్లో వైద్యసిబ్బంది ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు. శనివారం 'గ్రామీణులను వణికిస్తున్న జ్వరాలు' అనే శీర్షికను 'ప్రజాశక్తి' దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన మండల వైద్య అధికారి రాజేష్ కుమార్ అన్ని గ్రామాల్లో జ్వరాలపై సర్వే నిర్వహించారు. జ్వరాలు అధికంగా వస్తున్న గ్రామాలు, కాలనీలలో ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించారు. ఇంటి ఆవరణలో నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించుకోవాలని అవగాహన కల్పించారు. పాత టైర్లు, రోళ్లలో నిలువ ఉన్న నీటిని తొలగించే ఏర్పాట్లు చేశారు. లార్వా సర్వే నిర్వహించి జ్వరాలు వస్తున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఒ రాఘువయ్య, సిహెచ్ఒ మహదేవ యాదవ్, ఎఎన్ఎం స్రవంతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


నిల్వ ఉన్న నీటిని పరిశీలిస్తున్న సిబ్బంది

అటవీశాఖ ఆవరణలో పరిసరాల శుభ్రత

ప్రజాశక్తి - ముద్దనూరు

అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అశోక్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏక్ తారీక్, ఏక్ గంట, ఏక్ సాత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అటవీశాఖ కార్యాలయ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ చంద్రశేఖర్ రావు, ఎఫ్‌బిఒలు జేడీ రత్నరాజు, సుబ్బారాయుడు, పద్మనాభ్యయ్య, రజని, సిబ్బంది బాషా పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

వుయ్ లవ్ రీడింగ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మైదుకూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకపఠన కార్యక్రమం నిర్వహించారు. మైదుకూరు శాఖా గ్రంధాలయాధికారి సందీప్, పాఠశాల గణిత ఉపాధ్యాయుడు ఎల్.సూర్యనారాయణరెడ్డి సమక్షంలో విద్యార్థులు కథలు, విజ్ఞాన పుస్తకాలను చదివారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు. తద్వారా అన్ని విషయాల్లో పట్టు సాధించవచ్చన్నారు. ప్రతివారం ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి సందీప్ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను చదివిస్తున్న ఉపాధ్యాయులు

సీనియర్ న్యాయవాదికి సన్మానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

న్యాయవాద వృత్తిలో 45 వసంతాలు పూర్తి చేసుకున్న సీనియర్ న్యాయవాది ముడిమేల కొండారెడ్డిని స్థానిక జార్జిక్లబ్‌లో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రావుల రామమునిరెడ్డి మాట్లాడుతూ 1979 నుండి ఇప్పటిదాక కోర్టులో పేదలకు సహాయం చేసే బీదల కొండారెడ్డిగా పేరు సంపాదించారన్నారు. సన్మానగ్రహీత మాట్లాడుతూ సరైన సమయంలో సరైన న్యాయం అందక చాలామంది పేదలు ఇబ్బందులనెదుర్కొంటున్నారని, అలాంటి వారి పట్ల ప్రతి న్యాయవాది సానుకూల ధృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు రఘునాథరెడ్డి, శివశంకర్‌రెడ్డి, దస్తగిరి, చంద్రశేఖర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జయరామిరెడ్డి, న్యాయవాది సుమంత్‌కుమార్ పాల్గొన్నారు.


న్యాయవాది కొండారెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

వైసిపి మండలశాఖ అధ్యక్షుడిగా 'బెల్లం'

ప్రజాశక్తి - చక్రాయపేట

వైసిపి చక్రాయపేట మండలశాఖ అధ్యక్షులుగా బెల్లం ప్రవీణ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు ఆదివారం పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయన స్వగ్రామం చిలేకాంపల్లెకు చేరుకుని భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. సమస్యలను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సర్పంచ్ ఉత్తయ్య, బూత్ కమిటీ నెంబర్లు రఘునాథరెడ్డి, గురునాథ, బాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి నాగరాజు, బెల్లం కిరణ్‌కుమార్‌రెడ్డి, చెన్నారెడ్డి, గోపాల్, పట్టేం ప్రతాప్, దస్తగిరి పాల్గొన్నారు


కేక్ కట్ చేస్తున్న బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

అక్టోబర్ 1ని ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా ప్రకటించాలి

- రాయలసీమ విద్యావంతుల వేదిక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అక్టోబర్ 1ని ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా ప్రకటించాలని రాయలసీమ విద్యావంతులు వేదిక రాష్ట్ర కో- కన్వీనర్ ఎస్పీ మహమూద్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మద్రాస్ రాష్ట్రం నుంచి తెలుగు వారంతా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలనే లక్ష్యంతో అమరజీవి1953లో కోస్తా, రాయలసీమ ప్రాంతాలు కలిసి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేశారన్నారు. 1953 అక్టోబర్ 1న మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆ తర్వాత మూడేళ్లకు 1956లో తెలంగాణ ను కలుపుకొని 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతులు వేదిక జిల్లా కమిటీ సభ్యులు పద్మ, బషీర్, జగదీష్, దర్బాన్ బాషా, ఇస్మాయిల్, సృజన సామాజిక వేదిక కన్వీనర్ శ్రీను, మహిళా శక్తి కన్వీనర్ లక్ష్మీదేవి, రాయలసీమ విద్యార్థి శక్తి హరిత, బీసీ సమాఖ్య అధ్యక్షుడు బుర్ర రామాంజనేయులు, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న రాయలసీమ విద్యావంతుల వేదిక సభ్యులు

చీనీ తోటలకు 'పులుసు' దెబ్బ

ఎండిపోతున్న చెట్లు- రైతుల్లో ఆందోళన


ఎండిపోవడంతో తొలగించిన చీనీచెట్లు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ముదురు చీనీ తోటలకు పులుసు దెబ్బ తగిలింది. పులుసు పురుగు ఉధృతం కావడంతో చెట్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని సింహాద్రిపురం మండలంలో అత్యధికంగా చీనీ తోటలు సాగులో ఉన్నాయి. ముఖ్యంగా పులుసు పురుగు ముదురు తోటలపై ఎక్కువ ప్రభావం చూపుతోంది. నియోజవర్గంలో 50వేల ఎకరాల్లో చీనీ తోటలున్నప్పటికీ.. ఇందులో 30 వేల ఎకరాల్లో కాపు కాసే ముదురు చెట్లు ఉన్నాయి. రెండేళ్ల నుంచి పులుసు పురుగు కారణంగా చీనీ చెట్లు నిట్ట నిలువునా ఎండిపోతున్నాయి. ఆరుగాలం శ్రమించి కాపు దశకు తీసుకొచ్చిన తర్వాత చెట్లు ఎండిపోవడంపై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాపు దశకు రావడానికి సాధారణంగా ఐదు నుంచి ఆరు సంవత్సరాల సమయం పడుతుంది. ప్రస్తుతం చీనీచెట్లు 10 నుంచి 12 సంవత్సరాల వయసులోనే ఎండి పోతున్నాయి. గతంలో చీనీచెట్టు వయసు 20 నుంచి 25 సంవత్సరాల వరకు కాయలు కాసేవి. ప్రస్తుతం తక్కువ వయసులోనే చని పోతుండడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

క్రిమిసంహారక మందుల వ్యాపారులదే హవా..

చీనీ రైతులు తమ చెట్లను కాపాడుకోవడానికి క్రిమిసంహారక (మందుల) దుకాణాల వద్దకు వెళితే వ్యాపారులదే హవా నడుస్తోంది. చెట్లను సంరక్షించుకోవడానికి రైతులు మందులు అడిగితే వ్యాపారులు వారికి ఎక్కువ ఆదాయం ఉన్న వాటిని రైతులకు అంట గడుతున్నారనే ఆరోపణలున్నాయి. రైతు అడిగిన మందు కాకుండా ఇతర వాటినిస్తూ రైతులను మభ్యపెడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రైతులు మరింత నష్టపోతున్నారు. క్షేత్రస్థాయిలో క్రిమిసంహారక మందుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేయాల్సి ఉన్నా నామమాత్రంగానే చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

నాణ్యమైన మందులను ఇవ్వాలి..

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్‌బికెల్లో నాణ్యమైన పురుగు మందులను విక్రయించాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యంగా చీనీ తోటలకు సంబంధించి అన్ని రకాల పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచిస్తున్నారు. పులుసు పురుగు, వేరు కుళ్లు వంటి తెగుళ్లకు రాయితీతో మందులను ఇవ్వాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో ఉద్యానశాఖ అధికారులు పరిశీలించి చీనీ తోటలు ఎండిపోకుండా తగు సూచనలు ఇవ్వాలని బాధిత రైతులు కోరుతున్నారు.


చెట్టు మొదలుకు కనిపిస్తున్న పులుసు పురుగు

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందుల నియోజకవర్గంలోని సిఎం ఇలాకాలో ఇసుక అక్రమార్కులు, అరాచకాలకు అడ్డూఅదుపులేకుండా ఉందని టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె, చక్రాయపేట పాపాగ్ని నది నుంచి వందలాది లారీలతో ఇసుకను తరలిస్తున్నారని ఆరోపించారు. జెపి సంస్థలకు అనుమతులు లేవని అధికారులు చెబుతున్నా ఆగడంలేదన్నారు. ఇసుక తరలింపుతో భవిష్యత్తులో రైతులకు కూడా చెడు జరుగుతుందన్నారు. ఏ ఒక్క అధికారి కూడా ఇసుక స్మగ్లర్లపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని విమర్శించారు. నిత్యం 200 నుంచి 300 లారీలతో ఒకొక్క టిప్పర్ ఇసుక రూ.20 వేల నుంచి రూ.30 వేలకు విక్రయించుకొంటున్నట్లు ఆరోపించారు. పత్రికా విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రశ్నిస్తే 9 మంది విలేకరులపై దౌర్జన్యంగా కేసులు బనాయించడం దౌర్భాగ్యమన్నారు. రూ.50 కోట్లు ఇసుక రెండు నెలల్లో అధికార పార్టీ నాయకుల జేబుల్లోకి, స్మగ్లర్ల జేబుల్లోకి వెళ్లిందని ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకొనకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. దీనిపై కలెక్టర్, ఎస్‌పిని కలుస్తామన్నారు. గండి క్షేత్రంలో జరుగుతున్న అవకతవకలకు అంతు లేకుండా పోతోందన్నారు. గండి ఆలయ సహాయ కమిషనర్ ఇష్టారాజ్యంగా వ్యవహ రిస్తున్నట్లు ఆరోపించారు. గండి నిత్యన్నదాన కార్యక్రమానికి లక్షలాది రూపాయలు విరాళాలు ఇస్తుంటే దానికి లెక్కచారం లేకుండా పోయిందని పేర్కొన్నారు. గండి ఆలయ అధికారిపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ వేస్తామన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపి ప్రభంజనాన్ని సృష్టిస్తుందన్నారు. దీన్ని సిఎం జగన్ అపలేడని చెప్పారు. సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, శేషారెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, మడక శ్రీనివాసులు, పోతిరెడ్డి శివ, వేమా నారాయణ, గొగుల మల్లికార్జున, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

స్వామినాథన్ జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థులకు ఎంఎస్ స్వామినాథన్ జీవిత చరిత్ర పాఠ్యాంశంగా చేర్చాలని ప్రముఖ కవి, రచయిత లెక్కల వెంకటరెడ్డి సూచించారు. మైదుకూరు పట్టణంలోని లాస్య కంప్యూటర్ కోచింగ్ సెంటర్ ఆవరణలో ఆదివారం ప్రపంచ భారత శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ సంతాప కార్యక్రమాన్ని ప్రజాపక్షం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు రైతు సంఘం నాయకుడు గోసెట్టి వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా లెక్కల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎంఎస్ స్వామినాథన్ రైతు కమిటీ సిఫారసును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశిష్ట అతిథి యువరచయిత, హిస్టోరియన్ బొమ్మిశెట్టి రమేష్ మాట్లాడుతూ భావి శాస్త్రవేత్తలకు ఎమ్మెస్ స్వామినాథన్ ఆదర్శప్రాయుడని కొనియాడారు. రైతు సంఘం నాయకులు లెక్కల శ్రీనివాసులురెడ్డి, వీర నారాయణరెడ్డి, లేవాకు రామసుబ్బారెడ్డి, చంద్ర, పి.శ్రీరాములు, భాస్కర్, వెంకట శివరాం, బాల సుబ్బయ్య, షావల్లి, బివి శ్రీనివాసులు, చేతన్ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** ఆకలిపై యుద్ధం ప్రకటించి, ఎవ్వరూ కూడా ఆకలితో చనిపోకూడదని జీవితాంతం పరితపించిన మహానుభావుడు శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ అని పలువురు కొనియాడారు. స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయసేవా కేంద్రంలో స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, వైద్యులు డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, కవి జింకా సుబ్రహ్మణ్యం, ప్రముఖ చిత్రకారుడు తుపాలకు రామాంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు సూరారెడ్డి, మాధవరెడ్డి, సాయికుమార్, బాషా, హరి పాల్గొన్నారు.



సంతాపసభలో మాట్లాడుతున్న లెక్కల వెంకటరెడ్డి

శుభ్రతే ఆరోగ్యానికి ప్రధానం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎల్ఐసి ఎస్‌డిఎం కె.గిరిధర్ ఆధ్వర్యంలో కడప నగరంలోని ఎల్ఐసి ఉద్యోగులు ఉదయం డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్‌లోని పలు ప్రాంతాల్లోని పనికిరాని మొక్కలని పీకేశారు. పరిసరాలని శుభ్రం చేశారు, అందంగా తీర్చిదిద్దారు. అందరి స్వచ్ఛంద భాగస్వామ్యంతో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్ రావు, మేనేజర్లు సత్య ప్రసాద్, సత్య శ్రీనివాస్, ఆనందరావు, సేల్స్ శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, గురురాజ్, ఏఓ రమణ, ఇంజనీర్ శ్రీనివాస్, సంఘాల ప్రతినిధులు రఘునాథ్ రెడ్డి, చంద్రపాల్, రెడ్డి భాస్కర్ పాల్గొన్నారు. **కడప :** కడప నగరం 48వ డివిజన్ కృపా కాలనీలో ఆదివారం నగర కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ సూచనల మేరకు న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ, వాలంటీర్ పి.రవితేజ ఆధ్వర్యంలో దైవ సేవలో భాగంగా ప్రాంతపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛత హి సేవా కార్యక్రమం చేపట్టి వచ్చిన భక్తులందరూ కలిసి చర్చి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పి.రవితేజ, శాంతిరాజు, ఏ.అగస్టిన్, సరళ, దావీదు, నరసయ్య, రోజా, లీలావతి, సుంకమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల టౌన్ :** స్థానిక అటవీ క్షేత్రాధికారి వెంకటరణారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ ఒక గంట శ్రమిద్దాం మన పరిసరాలు శుభ్రం చేద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం దగ్గర పరిసరాలను శుభ్రం చేశారు. కార్యాలయం ముందు వైపు ఉన్న కంపచెట్లను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారి శ్రీకృష్ణ, బీట్ అధికారులు, రేంజ్ సిబ్బంది, ప్రొటెక్షన్ ఫోర్స్, డ్రైవర్లు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** పులివెందుల పట్టణాన్ని స్వచ్ఛ పులివెందులగా తీర్చిదిద్దామని వైసిపి ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. ఆదివారం స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా దేవాలయాలు, వైద్యాశాలలు, మార్కెట్‌లో గంట సేపు శ్రమదానం చేశారు. లయోలా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ రంగనాయకుల స్వామి ఆలయం ఆవరణలో, కూరగాయల మార్కెట్ ఆవరణలో, ప్రాంతీయ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సెల్వన్‌రాజు ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలలో, అన్ని సచివాలయంల పరిధిలో కౌన్సిలర్ల సహకారంతో కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ నరసింహరెడ్డి, దేవస్థానం కమిటీ ఛైర్మన్ సుధీకర్‌రెడ్డి, అంకాలమ్మ దేవాలయం ఛైర్మన్ నాగేంద్ర ప్రసాద్, నూర్ బాషా సంఘం అధ్యక్షులు రసూల్, కౌన్సిలర్ కోడి రమణ, కిషోర్, మహేశ్వర్‌రెడ్డి, కొండల్ రావు, శ్యామల దేవి, లయోల కళాశాల ప్రిన్సిపల్ అమల్‌రాజు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మురళి, వివిధ సంఘాల సభ్యులు, మునిసిపల్, మెప్మా, సచివాలయ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో స్వచ్ఛతే లక్ష్యంగా పారిశుధ్యానికి ప్రాముఖ్యత ఇస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ మూలే హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్‌తో కలిసి ఎర్రగుంట్ల నగర పంచాయతీ, మానవత స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఆర్‌టిసి బస్టాండ్ వెనుక స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థ తరపున రఘురామిరెడ్డి, రాజా వర్ధన్‌రెడ్డి, మేడ రమేష్‌బాబు, గంగాధర్‌రెడ్డి, సాంబ శివారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, మెప్మా సిఒ వసంత్‌రెడ్డి, శానిటరీ సెక్రటరీలు, మెప్మా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) :** కొత్తపల్లి పంచాయతీ అమృత్‌నగర్‌లో ఆదివారం ఏక్ తారీక్ ఏక్ గంట, స్వచ్ఛతహి కార్యక్రమాన్ని సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అధ్వ ర్యంలో నిర్వహించారు. కార్య క్రమంలో వైసిపి నాయకుడు రఘు నాథ్‌రెడ్డి, యువ నాయకుడు కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. స్థానిక రాయలసీమ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో గంటపాటు విద్యార్థులు శ్రమించి చెత్తాచెదారాన్ని తొలగించారు. ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి, కరస్పాండెంట్ తరునేందు శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వెంక టేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** శుభ్రమైన పరిసరాలతోపాటు ఆలోచనలు కూడా బాగుంటేనే మంచి సమాజం ఏర్పడుతుందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జూటూరు కళాక్షేత్రం, తాత్కాలిక కూరగాయల మార్కెట్‌లో ఆచన చీపురు పట్టి పరసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, కమిషనర్ వెంకటరమణయ్య, పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ జింకా లక్ష్మీదేవి, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో :** డిప్యూటీ డిఎంహెచ్ఒ బి.శివప్రసాదరెడ్డి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హిమబిందు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్ సుబ్బారెడ్డి,ఆశాలు పాల్గొన్నారు.


స్వచ్ఛత కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

వృద్ధుల సంరక్షణ సామాజిక బాధ్యత

ప్రజాశక్తి - వేంపల్లె

వృద్ధాప్యం సహజ ప్రక్రియ అని, వృద్ధులను గౌరవించడం, సంరక్షించడం సామాజిక బాధ్యతని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా తులసిరెడ్డి అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జననం, బాల్యం, కౌమరం, యవ్వనం, వార్ధక్యం, మరణం అనేది జీవిత చక్రం, జీవిత సత్యం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, వేమయ్య, ఉత్తన్న, అమర్నాథ్‌రెడ్డి, బాలం సుబ్బరాయుడు, నరసింహరెడ్డి, బద్రి, వినయ్, రాఘవయ్య, ఆటో ఫైనాన్స్ మేనేజర్ చాగలేటి వెంకటేష్ బాబు పాల్గొన్నారు.



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న తులసిరెడ్డి

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సిఎం సురేష్ నాయుడు నేతృత్వంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు ఆదివారం కొనసాగాయి. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, మాజీ ఎంపిపి శెట్టిపల్లి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాన విజయభాస్కర్ రెడ్డి, యమ్మనూరు ఆంజనేయులు, యమ్మనూరు సురేంద్ర, యమ్మనూరు మహేష్, ఇంజేటి వ్యానిస్, గోగుమాకుల కులయప్ప, బి.రాజేష్, ఆర్.రాజేష్, కె.బాబా ఫరాదాన్, ఎర్రదాసరి వినయ్, కె.షబీర్, పి.భాస్కర్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

– చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జి.వి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు రాజుపాలెం మాజీ సర్పంచ్ సాన వెంకటసుబ్బారెడ్డి, పర్లపాడు సౌరెడ్డి చంద్రశేఖర్, కల్లూరు మాజీ సర్పంచ్ నిరంజన్‌రెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి గొర్ల నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, మెరువా మూర్తి, పర్లపాడు చిన్నారామిరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తప్పులు చేయడం వల్లనే గుండె జబ్బులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మనిషి తప్పులు చేయడం వల్లనే గుండెజబ్బులొస్తాయని గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. జనవిజ్ఞానవేదిక (జెవివి) ఆధ్వర్యంలో ఆదివారం సాయత్రం స్థానిక జెవివి కార్యాలయంలో 'గుండె సమస్యలు-జాగ్రత్తలు-పరిష్కారాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. గత గురువారం మృతి చెందిన శాస్త్రవేత్త స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ పొగతాగడం వల్ల గుండె ప్రమాదం పెరుగుతుందన్నారు. పుట్టుకతో కూడా గుండె జబ్బులు వస్తున్నాయన్నారు. డయాబెటిస్ ఉన్నవారికి గుండెనొప్పి తెలియనందున ఆలస్యంగా గుర్తించడం వల్ల హార్ట్ ఫెయిల్యూర్ అవుతుందన్నారు. స్నానం చేసే సమయంలో ఆయాసం వస్తే పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. వంశపారంపర్యంగా గుండె జబ్బులున్నవారు ముందస్తు పరీక్షలు చేయించుకుంటూ ఉండాలన్నారు. ఊబకాయం, మానసిక వత్తిడి, కుటుంబ సమస్యల వల్ల గుండె సమస్యలు వస్తాయన్నారు. 7-8 గంటలు నిద్ర అవసరం అన్నారు. ప్రకృతి ఆస్వాదిస్తూ కనీసం రోజులో అరగంట నడవాలన్నారు. స్విమ్మింగ్, జాగింగ్, రన్నింగ్ వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందన్నారు. సంగీతం వినడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. జిల్లా గౌరవసలహాదారు గోపినాథ్‌రెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలంకి శ్రీరాములు, హేమంత్, జిల్లా సమత కన్వీనర్ దేవమణి, జెవివి నాయకులు డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, రాజేష్, ఉషారాణి, మాధవి, పెంచలయ్య, ఈశ్వరరెడ్డి, కృష్ణవేణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుండె చికిత్స నిపుణలు శ్రీనాథ్‌రెడ్డి

నేడు మాంసాహార విక్రయాలు నిషేధం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం జమ్మలమడుగు పట్టణంలో మాంసాహార విక్రయాలు జరపరాదని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో మటన్, చికెన్, చేపలు విక్రయించే దుకాణాలు, హోటళ్లు మూసేయాలన్నారు. **ఎర్రగుంట్ల :** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం మాంసాహార విక్రయాలు చేయకూడదని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మటన్, చికెన్, చేపలు విక్రయించే దుకాణాలు, నాన్‌వెజ్ హోటళు మూసేయాలన్నారు. ఎవరైనా విక్రయాలు జరిపితే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. **కొండాపురం :** సోమవారం గాంధీ జయంతి సందర్భంగా మండలంలో మద్యం, మాంసం విక్రయాలు జరుపకూడదని కొండాపురం సిఐ వేణుగోపాల్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా మద్యం, మాంసం విక్రయాలు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని సిఐ తెలిపారు.

వేమారెడ్డి సత్రంలో ఘర్షణ

మహిళకు గాయాలు, ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠంలోని వేమారెడ్డి అన్నదాన సత్రంలో ఆదివారం వేమారెడ్డి సత్రం ప్రెసిడెంట్ ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ అమృత్‌నగర్ చెందిన వైసిపికి చెందిన ఎంపిటిసి సౌభాగ్యమ్మకు గాయాలయ్యాయి. ప్రొద్దుటూరులోని కెవిఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. కొన్ని నెలలుగా ఇద్దరు వ్యక్తులు వేమారెడ్డి సత్రం ప్రెసిడెంట్ కోసం పోటీ పడుతూ ఒకరిపై ఒకరు అవినీతి చేశారంటూ విమర్శలు గుప్పించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఘర్షణ జరిగింది. ఎస్ఐ విద్యాసాగర్ సంఘటనాస్థలం వెళ్లి తగు చర్యలు చేపట్టారు.

ఎలుగుబంటి దాడిలో మరొకరికి..

బ్రహ్మంగారిమఠం మండలం రేకలకుంట గ్రామ పంచాయతీ పరిధి లోని గొల్లపల్లి గ్రామంలో ఎలుగుబంటి మూగ అబ్బాయి కాశీ నాయుడుపై దాడి చేసి గాయ పరిచింది. గాయ పడిన వ్యక్తిని స్థానికులు 108సాయంతో కడప రిమ్స్‌కు తరలించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలుగుబంటిని పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

IN THE COURT OF THE HONORABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : BADVEL

I.A.No. 1088/2023
O.S.No. 224/2023

Between:
Lomati Venkata Pavan Kumar Reddy, S/o.L.V.Subba Reddy, aged:31 Years, Hindu, Pvt.Employee, Residence Door No.10-1-256, Mydukur Road, Badvel Town & Mandal, YSR Kadapa District, A.P.

...Petitioner/Plaintiff

And

Turpunati Sudharshanam, S/o.T.Subba Rao, Aged:59 years, Hindu, Government Teacher in-Urdu Mandal Prajaparishat School, Porumamilla Raod, Badvel Town & Mandal, R/Door No.7-1-218/6, Gandhi Nagar, Sidhout Road, Badvel Town & Mandal, YSR Kadapa District, A.P.

...Respondents/Defendant

ప్రకటన

ఈ నెంబరు దావాలో ప్రతివాది అయిన టి.సుదర్శనం అను నీవు రాజశ్రీ కోర్టు వారి సమన్లు/నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందు వలన రాజశ్రీ కోర్టు వారి ఆదేశాల మేరకు ఈ ప్రకటన ద్వారా నీకు తెలియజేయడం ఏమనగా నీవు పైదావాలో హాజరు అగుటకు గాను 03.10.2023 తేదీన వాయిదా ఉంటున్నది. పై తేదీన ఉదయం 10. 30గంIIలకు నీవు పై తెలిపిన కోర్టు నందు హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల నీవు గానీ లేక నీ తరపు లాయర్ గాని ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనంతట నిన్ను ఎక్స్‌పా ర్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది:03.10.2023.

//By Order of the Court//

మొగలి నాగరాజు
అడ్వకేట్, కడప.